# జిల్లాలో 96.8 ఎంఎం వర్షపాతం నమోదు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా వ్యాప్తంగా 26మండలాల్లో మంగళవారం కురిసిన వర్షం 96.8ఎంఎంగా నమోదైంది. అత్యధికంగా కోడుమూరులో 11.4ఎంఎం, అత్యల్పంగా కర్నూలు రూరల్‌లో 0.4ఎంఎంగా నమోదైంది. హాలహర్వి 9.8 ఎంఎం, ఆస్పరి 8.2ఎంఎం, క్రిష్ణగిరి 6.4 ఎంఎం, గోనెగండ్ల 5.2ఎంఎం, వెల్దుర్తి 4.8 ఎంఎం, పత్తికొండ 4.6ఎంఎం, ఓర్వకల్లు 4.4ఎంఎం, ఎమ్మిగనూరు 4.0ఎంఎం, పెద్దకడుబూరు, నందవరం 4ఎంఎం, సి.బెళగల్, తుగ్గలి 3.0ఎంఎం,

మిగతా 2లో



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 04 డిసెంబరు 2024 | పేజీలు 8

శ్రీశైలం మల్లన్న దర్శనాలపై

## దేవస్థానం కీలక నిర్ణయం..!

- సామాన్య భక్తుల సౌకర్యార్థం రద్దీ రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనం, ఆర్జీత అభిషేకాలు నిలుపుదల
- ప్రతి శని,ఆది,సోమవారాల్లో స్వామివారి అలంకార దర్శనమే
- సామాన్య భక్తులందరికీ స్వామి అమ్మవార్ల సంతృప్తికర దర్శన భాగ్యం కల్పించడానికై నిర్ణయం
- దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించే భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతున్న కారణంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రద్దీ రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనం, ఆర్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదలచేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర

మిగతా 2లో

తుఫాన్ ప్రభావానికి

# వరి రైతులు బెంబేలు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావానికి మండలంలోని తుంగభద్ర దిగువ కాలువ కింద వరి పంటలను సాగు చేసుకున్న రైతులు బెంబేలు ఎత్తిపోతున్నారు. ఆరగాలం శ్రమటోర్చి పంట సాగు కోసం వేలాది రూపాయిలు ఖర్చులు పెట్టినా పంట కోత దశలో ప్రకృత్తి వైఫరీత్యా కారణంగా తుఫాన్ ప్రభావంతో నష్టాలు కల్గిస్తుందని రైతన్నలు వాపోతున్నారు. హొళగుందతో పాటు దాదపు 10 గ్రామాల్లో తుంగభద్ర దిగువ కాలువ ప్రవాహిస్తుంది. కాలువ కింద వేల ఎకరాల్లో మాగాణి ఉంది. మాగాణిలో వరి పంటలు,ఆరుతడి పంటల కింద మిరప,పత్తి,జోన్న ఇతర పంటలను రైతులు సాగు చేసుకుంటున్నారు. ప్రస్తుతం వరి పంట కోత దశలోకి రావడంతోరైతులు వారం రోజుల నుండి జోరుగా వరి కోత యంత్రాలతో వరి పంటను కోయించి దిగుబడిని పోలాల్లో, రైసు మిల్లులోఆరవేసుకుంటున్నారు. ఆకాల వర్షం,తుఫాన్‌గా మారి జోరుగా చినుకులు కరువడంతో రైతులు నిద్రహరం మాని ధాన్యంను కాపాడుకునేందుకు తారుపాళ్ళను కప్పడం,వర్షం తగ్గిన తరవాత

మిగతా 2లో

- ధాన్యం కాపాడుకునేందుకు రైతన్నలు నానా కష్టాలు
- వర్షానికి దిగుబడి తగ్గింది..ధర పడిపోయిందంటున్న రైతులు
- ప్రభుత్వం ఆదుకోవాలి రైతుల వినతి..

గజ్జహళ్లిలో ధాన్యంను ఎద్దులతో ఆరవేస్తున్న రైతులు



ధాన్యంకు తారుపాళ్ళు కప్పిన దృశ్యం





ధాన్యంను ఆరవేస్తున్న రైతు కూలీలు

రైతాంగానికి సాగునీరు అందించడమే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం



జీడీపీ నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

2లో

అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతుల

## భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి

కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



జ్యోతిప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

2లో

## బుక్ కీపర్ మాయాజాలం

- తన ఇల్లే బాడుగ రూంగా మార్చుకొన్న వైనం
- పొదుపు సంఘాలను తన ఇంటికే రావాలని హుకుం
- ప్రతి నెల కంతులు తనకే కట్టాలని డిమాండ్
- లెక్కలో తారుమారు బుక్ లో తారుమారు
- ఇన్ని చేసిన పట్టించుకోని గ్రామైఖ్య సంఘ లీడర్లు
- గతంలోనే తనపై ప్రాజెక్టు డైరెక్టర్ కు ఫిర్యాదు
- అభయ హస్తం,రైతుభీమా, ఎస్సి,ఎస్టీ,సప్లాయి, వంటి పథకాలలో అవకతవకలు

2లో

శ్రీశైలం దేవస్థానం నూతన ఈవోగా

## ఎం.శ్రీనివాసరావు నియామకం

2లో



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జిల్లా ప్రజా పరిషత్, కర్నూలు**

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్రకటన

**ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు నెం. ఇ4/337/2018 తేది: 25-11-2024**

కర్నూలు జిల్లా, జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలో ఒక సంవత్సర కాలానికి 01-01-2025 నుండి 31-12-2025 వరకు వాణిజ్య ప్రకటనల బోర్డుల కొరకు స్థలము లీజు ఇవ్వబడును. లీజు అంచనా మొత్తము రూ. 16.00 లక్షలు. టెండర్స్ ప్రారంభపు తేది: 01-12-2024 ఉదయం 10.30 గంటల నుండి టెండర్స్ స్వీకరణకు చివరి తేది: **16-12-2024** సాయంత్రం 4.00 గంటల వరకు. తదుపరి వివరముల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ **http://apeprocurement.gov.in** నందు చూడవచ్చును. సంప్రదించు ఫోన్ నెంబర్లు: 99631 78619, 94915 92524

సం/- **ముఖ్య కార్యనిర్వహణ అధికారి**
**జిల్లా ప్రజా పరిషత్, కర్నూలు.**

# శ్రీశైలం మల్లన్న దర్శనాలపై దేవస్థానం కీలక నిర్ణయం..!

**(మొదటి పేజి తరువాయి)**

ఆజాద్ తెలిపారు.ప్రతీ శని,ఆది, సోమవారాలు,ప్రభుత్వ సెలవుదినములు, వైదిక కమిటీ వారు సూచించిన విశేష రోజులలో రూ.500/-ల రుసుముతో కల్పించబడుతున్న శ్రీస్వామివారి స్పర్శదర్శనం, రూ. 5000/-ల రుసుముతో నిర్వహిస్తున్న గర్భాలయ ఆర్జిత అభిషేకాలు,రూ. 1500/-ల రుసుముతో నిర్వహిస్తున్న సామూహిక ఆర్జిత అభిషేకాలు, పూర్తిగా నిలుపుదల చేసామన్నారు.ఆ రోజులలో భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు.అదే విధంగా ఈ రోజులలో ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ,ప్రదోషకాల సేవలు కూడా నిలుపుదల చేసినట్లు,ఈ రద్దీ రోజులలో శ్రీవృద్ధమల్లికార్జున స్వామివారికి జరుపబడుతున్న ఆర్జిత అభిషేకములు,ఆలయంలో జరిగే అన్ని రకాల ఇతర ఆర్జిత సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.రద్దీ రోజులలో అమ్మవారి ఆలయ ముఖ మండపంలో నిర్వహించు కుంకుమపూజలు కూడా నిలుపుదల చేయడం జరిగిందన్నారు.ఆన్లైన్లో ఈ టికెట్లన్నింటిని కూడా నిలుపుదల చేయడం జరిగిందన్నారు.ఇప్పటికే ఆన్లైన్ ద్వారా ఈ టికెట్లను పొందిన భక్తాదులకు మాత్రం ఆయా సేవలు నిర్వహించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.కాగా శ్రీశైలక్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు విపరీతంగా పెరుగుతోందని సగటున శని,ఆది, సోమవారాల లో 40 వేల మందిదాకా భక్తులు ఆలయానికి రావడం జరుగుతోందన్నారు. మహాశివ రాత్రి,ఉగాది మహోత్సవ సమయాలలో రోజుకు లక్ష మంది దాకా భక్తులు ఆలయాన్ని విచ్చేస్తున్నారు. రద్దీకారణంగాశని,ఆది, సోమవారాలు, ప్రభుత్వ సెలవు రోజులలో గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు, స్పర్శదర్శనం పొందే టికెట్ల సంఖ్య అధికంగా ఉంటోందన్నారు.రద్దీ రోజులలో సామాన్య భక్తుల దర్శనానికి కనీసం 5 నుంచి 6 గంటల సమయం పడుతోందని దీనివలన కొన్ని సందర్భాలలో సాధారణ భక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.అదేవిధంగా క్యూలైన్లలో తొక్కిసలాటలను కూడా నివారించవలసివున్నది ఉందన్నారు.వైదిక కమిటీ సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రద్దీ రోజులలో స్వామివారి స్పర్శదర్శనాలు,ఆర్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయడం జరిగింద భక్తులు ఈ మార్పులను గమనించవలసినదిగా ఈవో కోరారు.

# జిల్లాలో 96.8ఎంఎం వర్షపాతం నమోదు

**(మొదటి పేజి తరువాయి)**

ఆదోని 2.8ఎంఎం, కౌతాళం 2.6ఎంఎం, కోసిగి 2.2 )ఎంఎం, చిప్పగిరి, మద్దికెర ఈస్ట్ 2.0ఎంఎం, గూడూరు, దేవనకొండ 1.8ఎంఎం, కల్లూరు 1.6ఎంఎం, హోళగుంద 1.2ఎంఎం, మంత్రాలయం 1.0ఎంఎం, కర్నూలు అర్బన్ 0.6ఎంఎంగా నమోదైంది.

# తుఫాన్ ప్రభావానికి వరి రైతులు బెంబేలు

**(మొదటి పేజి తరువాయి)**

తారు పాళ్ళలో ధ్యానంను వేసి ఎద్దులతో మనుషులతో ఆరవేస్తున్నా రు.ఇలా రైతులు నాన కష్టాలు పడుతున్నారు.ధాన్యం తడిసి ముద్దెయ్యాయని రైతులు దిక్కుతోచని స్థితిలో విలపిస్తున్నారు.ఈ సారీ ఆరకొరగా దిగుబడి వచ్చినా ధర లేక నష్టాలతో అల్లాడిపోతున్నారు.తడిసిన వరి ధాన్యంను ఎవరు కోనడంలేదని రైతులు వాపోతున్నారు.కావునా ప్రభుత్వం,ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి వరి రైతులను ఆదుకుని నష్టపరిహారం కల్పించాలని కోరుతున్నారు.

## శ్రీశైలం దేవస్థానం నూతన ఈవోగా ఎం.శ్రీనివాసరావు నియామకం

**శ్రీశైలం,మేజర్న్యూస్:** శ్రీశైలదేవస్థానం నూతన ఈవోగా ఎం.శ్రీనివాసరావు నియమితుల య్యారు.ఏడాది పాటు డిప్యూటీషన్ పై శ్రీశైలం ఈవోగా నియమిస్తూ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ఆయన శుక్రవారం శ్రీశైలం ఈవోగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

# సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్:** నగరంలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలల్లో మంగళవారం కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో ఈ టెస్ట్ నిర్వహించినట్లు మాస్టర్ టి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సాధికారిక విభాగ కన్వీనర్ షహనాజ్బేగం మాట్లాడుతూ మహిళలు ఈ రోజుల్లో కరాటే ఉషూ నేర్చుకోవాలని, ఆత్మరక్షణ, ఆరోగ్యం కోసం పెంపొందించుకోవడానికి ప్రతిరోజు క్రమం తప్పకుండా శిక్షణను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగ సభ్యులు పాల్గొన్నారు.




# రైతాంగానికి సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** జిల్లాలోని రైతాంగానికి వంటలు రైతులు చేతకి అందేవరకు సాగునీరు అందించడమే కూటమి ప్రభు త్వ లక్ష్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం గాజుల దిన్నె ప్రాజెక్టులోని నీటికి గంగా పూజ చేసి ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టు రైతులకు సాగు నీటిని ఎమ్మెల్యే బీవీ విడుదల చేశారు. కుడి కాల లవకు 30 క్యూసెక్కులనీరు. ఎడమ కాలు వకు 30 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన రైతులనుద్దేశిం చి మాట్లాడుతూ ఈ ఏడాది రబీ సీజన్లో ఆయకట్టు రైతులకు సాగు నీరు విడుదల చేస్తున్నామని ప్రాజెక్టులో 2.2 టీఎంసీ నీరు ఉన్నందుకు ప్రస్తుతం 18వేల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తున్నామన్నారు. రైతులు వేరుశనగ, లక్కజొన్న, సజ్జ, తదిత ర ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని కోరారు. పంటలు రైతుల చేతికి అందే వరకు సాగు నీరు అందిస్తామన్నారు. జీడీపీ నీటికి ఆర్డీఎస్. గుండ్రేవుల ప్రాజెక్టు నీరు తోడైతే జిల్లాపశ్చిమ ప్రాంతం సస్యశామలం అవుతుందన్నారు. సీఎం అనుమతులు వచ్చిన వెంటనే ఆర్డీఎస్. గుండ్రేవుల పను లు చేపడతామన్నారు. గత వైసీపీ పాలనలో ముందుచూపులేకుండా అధికారులు, నాయకులు తీసుకున్న నిర్ణయాలవల్ల జీడీపీ సాగు నీటి ప్రాజెక్టు కాస్తా తాగునీటి ప్రాజె క్టుగా మారిపోయిందని ఆయన ఆవేద న వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రాజెక్టుకు వర దనీరు వచ్చి చేరడం హంద్రీనీవా, ఎల్లెల్సీ నీరు చేరడంతో ప్రాజెక్టు కింద సాగు భూములు కళకళలాడుతున్నాయని అదే వైసీపీ పాలనలో బీడు భూములుగా ఉండేవని అన్నారు. జీడీపీ కింద ఆయకట్టు భూముల కు సాగునీరు విడుదల చేయడంతో రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ విజయ్కుమార్, ఏఈ మహమ్మద్ ఆలీ, ఉగ్రనరసింహుడు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి:** అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభావంతుల నాయకత్వాన్ని భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్బాష పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో 65వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిభను అంగవైకలయ అడ్డుకోలేదన్నారు. ప్రపంచంలో ఎంతోమంది గొప్ప వ్యక్తులు నిరూపించారన్నారు. భారతదేశలలో సుధాచంద్రన్ కూడా ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నారన్నారు. ప్రపంచంలో ఖగోళశాస్త్రానికి సంబంధించి స్టీఫెన్ హాకింగ్ పరిశోధలు ఇప్పటికీ చాలమందికి గైడ్గా ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విభిన్న ప్రతిభావంతుల నాయకత్వాన్ని బలపరచి సమాజ అభివృద్ధిలో వారిని భాగస్వామ్యులను చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 31వేల 69మంది వికలాంగులకు నెలకు రూ.6వేల చొప్పున రూ.18.96కోట్ల పెన్షన్ను అందజేస్తున్నామన్నారు. అదే విధంగా అవసరం ఉన్న వారికి ట్రై సైకిళ్లను, హియరింగ్ ఎయిడ్స్ తదితర పరికరాలను కూడా అందజేస్తున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం నగరంలో నిర్మిస్తున్న వసతి గృహం దాదాపుగా 80శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్సీకి సంబంధించి కోచింగ్ సెంటర్స్తో మాట్లాడి ఉచితంగా కోచింగ్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి మాట్లాడుతూ అన్ని జన్మలలో ఉత్తమ జన్మ మానవ జన్మ అన్నారు. చట్టాలను వినియోగించుకొని వారి హక్కులను పొందాలన్నారు. విభిన్న ప్రతిభావంతులోల ఉత్తమ సేవలు అందజేసిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. అనంతరం ప్రతిభావంతులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీవో హిమప్రభాకర్రాజు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, విభిన్న ప్రతిభాంతుల సంక్షేమ అధికారి రయీస్ ఫాతిమా, డీఆర్డీఏ ఇన్చార్జి పీడీ నాగశివలీల, డీఎస్వో రాజారఘువీర్, విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



డ్యాన్స్ వేస్తున్న దృశ్యం

# బుక్ కీపర్ మాయాజాలం

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంబదహాళ్ శ్రీ ఆంజనేయం గ్రామైఖ్య సంఘంలో బుక్ కీపర్గా పనిచేయుచు న్నా ఎల్లారెడ్డి తన ఆగడాలకు మోసాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. నిరక్షరాశులను లక్ష్యంగా చేసుకుని తన గుప్పిట్లో పెట్టుకొని మోసాలకు పాల్పడుతున్నాడు. తను చేసే మోసాలను అడిగేవారు లేకుండా పోయింది. అడిగితే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు దూరం చేస్తాడని భయ పడుతూ అడగడం మానేశారు. అడిగిన వారిపై వ్యక్తి గత దాడి. గ్రామైఖ్య సంఘంలో లీడర్లు నిరాక్ష రాస్యులు కాగా అది తనకు కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు. అంతమాత్రమే కాదు గతంలో ఎస్సీలకు సబ్సిడీ, సున్న వడ్డీ, సప్లాయిన్ నిదులలో తారుమారు జరిగినట్టు అనుమానాలు వ్యక్తం అయాయి. అభయ హస్తం పథకం పేరుతో వెలకు వేల రూపాయలు కట్టించిన ఇంతవరకు ఆడబ్బు ఎక్కడుందో, ఎంత వుందో, ఎవరికి తెలియదు. ప్రభుత్వ లోన్ పొందుకోవాలంటే డాక్ మెంట్, తనకు కూలీ, లోన్ వచ్చినపరోజు డబ్బే ఇలా నెల ఒక్క గ్రూప్ నుండి కొంత డబ్బు ఇలా ప్రతి లోన్ రావాలన్న ఇతని ముడుపులు చెల్లించిన తరువాతే లబ్ధి దారులకు చేరేది. శ్రీనిధి, ఉన్నతి, పథకాలలో తప్పుడు లెక్కలు చూపి లబ్ధిదారులను మోసం చేయగా ఇదే విషయంపై మండలవెలుగు సిబ్బంది దృష్టికి తెలుపగా స్టేట్ మెంట్లో ఒక్క విధంగా తను ఎంట్రీ బుక్ లో ఒక్క విధంగా లబ్ధిదారుల బుక్ లో మరోవిధంగా తేడాలను అధికారులు గుర్తించడం జరిగింది. ఇలా పొంతనలేని లెక్కలు,సమాధానాలు చెప్పి అమాయకమైన మహిళలను గ్రూప్ లీడర్లుగా ఏర్పాటు చేసుకొని ఇటువంటి మోసాలకు పాల్పడుతున్న ఇతనిపై గ్రామైఖ్య సంఘంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఏపీ మోడల్ పాఠశాలలో విద్యార్థులతో విద్యాబోధనపై కలెక్టర్ ఆరా

**- మిట్నాల ఏపీ మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ**
**- విద్యార్థులతో విద్యాబోధనపై ప్రశ్నలవర్షం**

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** నంద్యాల మండలం మిట్నాల ఏపీ మోడల్ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో విద్యాబోధనపై ప్రశ్నల వర్షం కురిపించారు. మంగళవారం నంద్యాల మండలంలోని మిట్నాల ఏపీ మోడల్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ భవిష్యత్తులో ఏ కోర్సు చేయాలనుకుంటున్నారు, ఆదర్శ పాఠశాలలో ఎలాంటి విద్యాబోధన అందిస్తున్నారు, ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఇస్తున్నారా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో మరుగుదొడ్లు బాగున్నాయా, నీటి వసతి బాగుందా తదితర విషయాలను అడిగి తెలుసుకుంటూ పరిశీలించారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణతా శాతం విద్యార్థుల హాజరు రికార్డులను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను పరిశీలించారు. మిట్నాలలో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో తరగతి గదులతో పాటు వంటశాల, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.


విద్యార్థులతో విద్యాబోధనపై వివరాలు అడుగుతున్న కలెక్టర్ రాజకుమారి

# పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల నూతన ఆవిష్కరణల టెక్‌ఫెస్ట్–24

## – రెండు రోజుల పాటు ఫెస్ట్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఇఎస్‌సి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఎంతో చారిత్రాత్మక గుర్తింపు ఉంది. ఎంతోమంది మేధావులు ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడి తాము ఈ నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో చదివామని చెబుతూ కళాశాలకు ఎంతో గుర్తింపు తెచ్చారనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికీ తన సత్తా చాటుకుంటూ ముందుకు సాగిపోతూ నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగిపోతున్నది. ఇందులో భాగంగా నంద్యాల, కర్నూలు జిల్లాలోని 12ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలోని 317మంది విద్యార్థులు సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ తదితర విభాగాలలో వారివారి నూతన ఆవిష్కరణలను కళాశాలలో ఈనెల 6,7 తేదీలలో టెక్‌ఫెస్ట్–2024 ద్వారా ప్రదర్శిస్తారని ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. బుధవారం కళాశాలలో టెక్‌ఫెస్ట్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టెక్‌ఫెస్ట్ ప్రారంభోత్సవానికి నంద్యాల, కర్నూలు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, నంద్యాల జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ, తదితరులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 6వ తేదీ ఉదయం 10గంటలకు జరిగే కార్యక్రమానికి ఎస్‌వీయు



టెక్‌ఫెస్ట్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాసప్రసాద్, సురేష్‌బాబు, శ్రీనివాసరెడ్డిలు

రీజనల్ జాయింట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ ప్రియ పర్యవేక్షణలో వేడుకలు జరుగుతాయన్నారు. 7వ తేదీ సాయంత్రం 4గంటలకు ముగింపు ఉంటుందన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యతను వెలికితీసేందుకు ఉత్తేజపరిచేందుకు టెక్‌ఫెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంటర్ ఒకేషనల్, ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులను కూడా ఆహ్వానించడం జరిగిందన్నారు. విద్యార్థులలో జిజ్ఞాస కలిగించేలా ఈ ప్రాజెక్టులు ఉంటాయని తెలిపారు. కళాశాల విద్యార్థులు సందర్శించి తమలో దాగివున్న నైపుణ్యాన్ని పెంచుకొని నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సురేష్‌బాబు, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

## పత్తి విత్తనశుద్ధి కేంద్రాలు

# ఆకస్మిక తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో మురళీకృష్ణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పత్తి విత్తశుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయాధికారి వైవీ మురళీకృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయ్యలూరు మెట్ట దగ్గరలోని శ్రావణ లక్ష్మి సీడ్స్‌లో రిజిస్ట్రర్లు, పత్రాలు, కంపెనీలోని స్టాక్‌లను ఆయన పరిశీలించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల పత్తి విత్తనాలను మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని అన్నారు. కంపెనీల నుంచి తెచ్చిన పత్తి విత్తనాలు, తిరిగి కంపెనీకి పంపే పత్తి విత్తనాల నిల్వలను, కంపెనీల వారీగా రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. విత్తనశుద్ధి కేంద్రాల యజమానులు పత్తి ప్రాసెసింగ్ చేసిన తర్వాత వచ్చే వ్యర్థాలను ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయాలని సూచించారు. ప్రతి నెల శుద్ధి చేసిన విత్తన స్టాక్ నిల్వల రిపోర్టును కంపెనీల వారీగా నంద్యాల మండల వ్యవసాయాధికారికి, జిల్లా వ్యవసాయాధికారికి అందజేయాలని అన్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడిన విత్తన చట్టం 1966కి అనుగుణంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల

# దినోత్సవ వేడుకలు


మాట్లాడుతున్న ఈవోఆర్డీ పి.శ్రీహరి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలిలోని సెక్రెడ్ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల వెన్నెల వికలాంగుల సమైక్య ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించిన సభలో ఈవోఆర్డీ పి.శ్రీహరి మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వాటిని విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని ఎదగాలన్నారు. ఏపీవో హేమసుందర్ మాట్లాడుతూ వికలాంగులకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా ప నులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో శ్రీనివాసులుయాదవ్, జూనియర్ ఇంజనీర్ ప్రదీప్‌కుమార్, వెన్నెల వికలాంగుల సమైక్య నాయకులు వినోద్, ప్రసన్నరాణి, లక్ష్మణ్‌నాయక్, గోవిందరాజులు, సుంకన్న పాల్గొన్నారు.

# రైతులే రబీ పంట భీమా చేసుకోవాలి

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** రైతులు రబీలో సాగు చేసిన వివిధ పంటలకు భీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. మంగళవారం ఏ కోడూరు పార్నపల్లె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంట బీమా ప్రీమియంను రైతులు సిఎస్సి సెంటర్ నందు వ్యక్తిగతంగా నమోదు చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ చివరి వరకు వరి పంటకు, జొన్న మినుము పంటలకు డిసెంబర్ 15 వరకు ప్రీమియం చెల్లించుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుతం తుఫాను దృష్ట్యా వరి కోతలు రైతులు అప్రమత్తమై ధాన్యాన్ని తడవకుండా జాగ్రత్త పాటించాలి అన్నారు. పశు వైద్యాధికారిని డాక్టర్ గౌసియా బేగం మాట్లాడుతూ సహకరించాలని,


సూచనలిస్తున్న మండల వ్యవసాయధికారి స్వాతి

పశుగ్రాసం పెంపకం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్నపల్లి సర్పంచ్ షబ్బీర్ అహ్మద్, వివిఏ మంజుల, ఎంపిఈఓ మాధవి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైం స్పాట్

## దొంగ బైక్‌లను వెంబడించి పట్టుకున్న

# ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్

## – రెండు బైక్‌లు స్వాధీనం


ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఇళ్లలో చోరీకి పాల్పడి బైక్‌లపై పారిపోతున్న దొంగలను ఏఆర్ కానిస్టేబుల్ వెంబడించి బైక్‌లను పట్టుకున్న మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నగరంలోని కలెక్టరేట్‌లో డ్యూటీ చేసి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మహబూబ్‌బాష మంగళవారం తెల్లవారుజామున ఇంటికి వెళ్తున్నారు. ఈ సమయంలో నగర శివారులోని స్కంద హిల్స్ దగ్గర వెళ్తుండగా మూడు బైక్‌లపై ముగ్గురు వ్యక్తులు వస్తుండగా వారిని ఆపి విచారించేందుకు మహబూబ్‌బాష వెళ్లాడు. దీంతో ముగ్గురు వ్యక్తులు రెండు బైక్‌లను అక్కడే వదిలేసి ఒకే బైక్‌పై పరారయ్యారు. దీంతో ఆయన ఆ వ్యక్తులు దొంగలు అని భావించి తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే తాలూకా పోలీసులు అక్కడకు చేరుకొని దొంగలు వదిలేసి వెళ్లిన రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై పోలీసులు విచారణ చేయగా స్కంద హిల్స్‌లో బి.61లో నివాసముంటున్న సురేష్ ఇంట్లో రెండు తులాల బంగారు, రూ.15వేల నగదు, బి.81లో నివాసముంటున్న ఎస్.రాజు ఇంట్లో రెండు తులాల బంగారు, రూ.10వేల నగదు అపహరించుకొని వెళ్లినట్లు తేలింది. దొంగలు వదిలేసి వెళ్లిన బైక్ నెంబర్ల ఆధారంగా విచారణ చేయగా ఒక బైక్ ఉలిందకొండ పోలీసుస్టేషన్‌లో దొంగతనాన్ని గురైనట్లు తేలగా, రెండో బైక్ అనంతపురం జిల్లా ధర్మవరంలో దొంగతనం చేసినట్లు తేలింది. దీంతో దొంగలను గుర్తించిన ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ మహబూబ్‌బాష సహచర సిబ్బంది అభినందించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

# గుండెపోటుతో వైసీపీ నాయకులు కోటేశ్వరరెడ్డి మృతి


కోటేశ్వరరెడ్డి(ఫైల్‌ఫోటో)

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ లక్ష్మిదేవి భర్త, వైసీపీ నాయకుడు కోటేశ్వరరెడ్డి(60) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. హైదరాబాద్‌లో ఉన్న ఆయనకు ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించేలోపు మృతిచెందారు. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని రాంపల్లి గ్రామానికి తీసుకవచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. కోటేశ్వరరెడ్డి మృతి విషయాన్ని తెలుసుకున్న పార్టీ మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్, వైసీపీ నాయకులు తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, రాంపల్లి నాగభూషణ్‌రెడ్డి, కొట్టాల వెంకటరాముడు, పెండేకల్లు బసిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శభాష్‌పురం హనుమంతు, సుధాకర్‌రెడ్డి, రామలింగాయపల్లె రంగనాథ్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం తెలిపారు. కోటేశ్వరరెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రస్తుతం అందుబాటులో లేరని, అందువల్ల సోమవారం రాంపల్లి గ్రామానికి వచ్చి కోటేశ్వరరెడ్డి సభ్యులను పరామర్శిస్తారని తెలిపారు.

# యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దాం


మాట్లాడుతున్న మమతానాగిరెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దామని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మమతా నాగిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు అన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మురళీక్రిష్ణ అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రైతన్నలు అప్పులు పాలు చేసిన ఘనత బీజేపీది అన్నారు. ఉద్యోగాలు కల్పించే ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. అధికారంలోకి వచ్చి 10ఏళ్లు అయినా 2లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. మతం పేరుతో కులాల పేరుతో అధికారం చేపట్టేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువతదే కీలకపాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్‌జిలానిబాష, కాశీంవలి, క్రాంతినాయుడు, లక్ష్మినారాయణ, రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

# పసల్ భీమా కోసం దరఖాస్తులు చేసుకోండి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** రబీ సీజన్‌లో పంటలు వేసిన ప్రతీ రైతు ప్రధానమంత్రి పసల్ భీమా యోజన భీమా కోసం ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మహేష్ తెలిపారు. మంగళవారం శివపురం, గుమ్మడాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం తుఫాన్ వర్షం కురుస్తుండటంతో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మహేష్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల పంట పొలంలో నిలిచిన నీటిని కాల్వల ద్వారా నీటిని బయటకు పంపించాలని అన్నారు. కోతలకు సిద్ధంగా ఉన్న వరి పంటలను ఇప్పుడు కొయ్యడం మంచిది కాదని అన్నారు. వరి గింజలు తడిసినట్లైతే మొలకెత్తకుండా ఉప్పు ద్రావణాన్ని వాటిపై పిచికారి చేసుకోవాలని అన్నారు.

సూర్య



# వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

## దాచుకోడం-దోచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ..?

**కోసిగి, మేజర్‌న్యూస్:** గత వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందని, దాచుకోవడం-దోచుకోవడం తప్ప.. అభివృద్ధి ఎక్కడ..? అని తెలుగు యువ నాయకులు రామకృష్ణారెడ్డి, ముత్తురెడ్డి, రామిరెడ్డి అన్నారు. మంగళవారం ఎల్ఎల్సి గెస్ట్‌హౌస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. వృద్ధులకు, వితంతువులకు 3వేల ఫించన్‌ను 4వేల రూపాయలు, అలాగే వికలాంగుల ఫించన్ 6వేల రూపాయలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంద


సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

న్నారు. అన్న క్యాంటీన్‌ను 175కు పైగా ఏర్పాటుచేసి పేదవారికి 5రూపాయలకే కడుపునిండా అన్నం పెడుతున్న ఘనత కూటమిదేనన్నారు. పంచాయితీ అభివృద్ధిని పూర్తిగా కుంటుబడి ఉన్న దాన్ని తెలుగుదేశం ప్రభుత్వం పంచాయితీలకు వేల కోట్లలో నిధులు మంజూరుచేసి అలాగే గుంతలపడ్డ రోడ్లకు 950కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ పథకం వంటి పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైకాపా నాయకులు ప్రదీప్‌రెడ్డి విమర్శించడం తగన్నారు. అలాంటి అసత్య ఆరోపణలు మానుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జ్ఞానేష్, తోవి రామకృష్ణ, నాడుగేని అయ్యన్న, వక్రాణి వెంకటేశులు, చింతలగేని నర్సరెడ్డి, సంజీవిగేని ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇసుక డిపో ప్రారంభం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్ట దగ్గర షేక్ అబ్దుల్ కుద్దూస్ ఏర్పాటు చేసిన ఇసుక డిపో/స్టాక్ యార్డ్‌ను టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ అయ్యలూరు మెట్ట ఇసుక స్టాక్ పాయింట్ వల్ల చుట్టుపక్కల ప్రజలు నంద్యాల ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు ఇసుక డిపో తెరిచి ఉంటుందని ఒక ఆధార్‌కార్డుపై రోజుకు 20 టన్నులఉ మాత్రమే ఇసుకను కొనుగోలు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు.


నూతన ఇసుక డిపోను ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫయాజ్

# రేషన్ బియ్యం పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు


డీఎస్‌వో చర్చిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి:** జిల్లాలో ఎవరైనా రేషన్ బియ్యాన్ని పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొంకతి లక్ష్మినారాయణ అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా డీఎస్‌వో ఆయన సమావేశమై మాట్లాడారు. రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం మోపాలన్నారు. రేషన్ బియ్యం పక్కదారి మళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# వర్షం వస్తే చిత్తడే చిత్తడి..

## ప్రజల ఇబ్బందులు - పట్టించుకోని అధికారులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అట్టేకల్లు గ్రామంలో వర్షం వస్తే చిత్తడి చిత్తడిగా మారుతుందని గ్రామప్రజలు ఆరోపించారు. మంగళవారం వర్షం నీరు నిల్వ 100 మీటర్ల వరకు నిల్వ ఉంటుందని, నీటిని బయటకు తరలించే నాథుడే కరువ య్యారని గ్రామస్థులు వాపోయారు. గ్రామంలో సీసీరోడ్డు వేస్తామనే ధీమాతో మాట్లాడుతున్నారన్నారు. గ్రామంలో ప్రతినిత్యం ప్రజలు గొడవలకు దిగుతున్నారన్నారు. వర్షం నీటిని బయటకు పంపి డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, వర్షం వస్తే చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. నేతలు మారినా మా బ్రతుకులు మారవని, తల రాతలు మారవని తెలియజేశారు. గ్రామానికి ఎఈఈ వస్తే సమస్యలను విన్నవించకుండా వెనుతిరిగి వెళ్లారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ, వర్షం నీరు రాకుండా తగు చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని ఎఈఈ వెంకటేష్‌ను గ్రామస్థులు కోరుతున్నారు.


వర్షం నీరు నిల్వ ఉన్న దృశ్యం

### సాగునీటి సంఘాల ఎన్నికల్లో

# వైసీపీ తరుపున పోటీకి సిద్ధం : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో సాగునీటి ఎన్నికలు జరిపితే ఆలూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ బరిలోకి నిలవడానికి సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో సాగునీటి సంఘాల ఎన్నికలపై దృష్టి సారిస్తామని నియోజకవర్గం లో ఉన్న సాగునీటి సంఘాల ఎన్నికల్లో అన్నిచోట్ల వైఎస్ఆర్సిపి అభ్యర్థులు పోటీలో ఉంటారని వైసీపీ అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డి సాగునీటి రంగానికి పెద్ద పీట వేశారన్నారు.ఆలూరు నియోజకవర్గంలో వేదావతి, నగరడోన ప్రాజెక్టు పనులు మొదలు పెట్టారని కూటమి ప్రభుత్వం సాగునీటి పై దృష్టి సారించలేదన్నారు.వేదావతి, తుంగభద్ర,నగరడోన రిజర్వాయర్ ప్రాజెక్టుల పై బడ్జెట్లో ఒక రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు.ఈ సమావేశంలో చిప్పగిరి మండలం కన్వీనర్ మారయ్య, వైస్ఎంపిపి నాగేష్, మల్లికార్జున, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోపాలను అధిగమించి ... లక్ష్యాన్ని చేరుకోవాలి

## - భవిత కేంద్రంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అందించే అవకాశాలను అందిపుచ్చుకొని తమలోని లోపాలను అధిగమించి అనుకున్న లక్ష్యాలను దివ్యాంగులు చేరుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి అన్నారు. మంగళవారం పట్టణంలోని వికలాంగుల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి మాట్లాడుతూ దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా వారి లోపాన్ని అధిగమించి విద్యలో రానించేలా తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు సహకరించాలని అన్నారు. దివ్యాంగులంటేనే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారని,దివ్యాంగుడివి నీకెందుకు అంటు వివక్ష చూపడం సరికాదని, ప్రతి ఒక్కరు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సాహాన్ని అందిస్తు వారిపట్ల ప్రేమ ఆప్యాయతగా ఉండాలని కోరారు. దివ్యాంగులు తమలో ఉన్న లోపాన్ని చూసుకొని అధైర్య పడకుండా లోపాలను అధిగమించి ఆత్మస్థైర్యంతో అనుకున్న గమ్యాలను చేరుకోవాలని అన్నారు. దివ్యాంగుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలతో పాటు సదవకాశాలను కల్పిస్తున్నాయని, ప్రభుత్వం అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని బంగారు భవిషత్‌కు బాటలు వేసుకోవాలని అన్నారు. ఇప్పటికే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనిత హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పి మంజు, ప్రత్యేక ఉపాధ్యాయులు శోభన్ బాబు నాయక్, ప్రమీల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి

### కన్నుల పండుగగా

# కార్తీక పూజలు

## - కన్నుల పండుగగా కార్తీకదీప మహోత్సవం
## - మొక్కులు తీర్చుకున్న భక్తులు


దీపం వెలిగిస్తున్న భక్తులు

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో ఘనంగా, కన్నుల పండుగగా కార్తీక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోసిగిలో వెలసిన కోసిగయ్య(ఆంజనేయస్వామి) సోమవారం అర్ధరాత్రి నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, మంగళారతి, ఆకుపూజ వంటి పూజలు నిర్వహించారు. అలాగే కార్తీకమాసం మొదలైనప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి దురలవాట్లకు, చెడుఅలవాట్లుకు పోకుండా నియమ-నిబంధనలతో నిష్టగా ఉండి కార్తీక పూజ రోజున మొక్కులు తీర్చుకుంటారు. భక్తులు దేవాలయంలో కార్తీక దీపాన్ని వెలగించి మొక్కులు తీర్చుకుంటారు. అలాగే సాయంత్రం యువతీ యువకులు కోలాటాలతో ఆకట్టుకున్నారు.


పూజలందుకుంటున్న కోసిగయ్య స్వామి

# ఆర్.కృష్ణయ్యను విమర్శించడం దారుణం

## - ఆయన జీవితం బీసీ శ్రేయస్సు కోసం అంకితం
## - బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** నాలుగు దశాబ్దాల పాటు బీసీల హక్కులు, సమస్యల కోసం నిరంతరం ఉద్యమాలు చేపట్టి బీసీల అభివృద్ధే ఆశగా, శ్వాసగా బతికిన ఆర్.కృష్ణయ్యపై వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణమని, వెంటనే వాటిని ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని బీసీ భవన్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లికి చెందిన గురవయ్యయాదవ్ ఆర్.కృష్ణయ్య బీసీల ద్రోహి అని, ఊసరవెల్లి రంగులు మారుస్తాడని, బీసీల జాతిని పణంగా పెట్టిన తన రాజకీయ స్వార్థానికి వాడుకుంటున్నాడని ఆరోపించడం దారుణమన్నారు. పుట్టుకతోనే ఆర్థికంగా స్థితిమంతుడైన కుటుంబంలో పుట్టిన ఆయన విద్యార్థి దశ నుంచే అనేక బీసీ పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. కృష్ణయ్య పోరాటాల ఫలితంగానే నేడు బీసీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, బీసీ వసతి గృహాలు, బీసీ స్టడీ సర్కిల్, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు వచ్చాయన్నారు. తన జీవితం అంతా కూడా బీసీల అభివృద్ధి కోసం అలుపులేని పోరాటాలు చేసిన ఆర్.కృష్ణయ్యను విమర్శించడం దారుణమని, ఆయనకు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక ఎవరైనా ఆర్.కృష్ణయ్యను విమర్శిసేత ఊరుకునేది లేదని చట్ట ప్రకారంగా విమర్శలు చేసిన వారిపై పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేంపెంట రాంబాబు, బోయ సంజన్న, శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుగురు వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు అన్వర్‌హుసేన్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నక్కలమిట్ట శ్రీనివాసులు

## ఏ కోడూరులో నీటి ట్యాంకుకు మరమ్మతులు

### ప్రజలు సహకరించాలని కోరిన సర్పంచ్ జ్ఞాన భరణం

**బండి ఆత్మకూరు రూరల్ , మేజర్ న్యూస్ : -** మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలోని రక్షిత మంచినీటి సరఫరా పథకం సంబంధించిన ట్యాంకు మరమ్మతులు చేస్తున్నామని గ్రామ సర్పంచ్ మన్నే జ్ఞానభరణం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ట్యాంకు పెచ్చులు ఊడటం తో అక్కడక్కడ పోల్స్ మరమ్మతులకు చేసుకున్నాయని అన్నారు. నీటి ట్యాంకు పైభాగాన మరియు కింది భాగాన స్లాబ్ మరమ్మత్తులు పనులు మంగళవారం ప్రారంభించామన్నారు. మరమ్మత్తుల కోసం హైదరాబాదు నుండి ప్రత్యేక కెమికల్స్ ఉపయోగిస్తున్నామని దీనివల్ల మరో 10 ఏళ్ల వరకు నీటి ట్యాంక్ ని ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. మరమత్తుల కారణంగా దృష్ట్యా గ్రామములో నాలుగు రోజులపాటు కుళాయిలకు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నట్లు, గ్రామ ప్రజలు ఈ విషయంలో సహకరించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.



ట్యాంకు మరమ్మత్తుల పనులు నిర్వహిస్తున్న దృశ్యం

## నేడు వేలం పాట

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన బుగ్గరామేశ్వరస్వామి దేవస్థానంలో సంవత్సరం పాటు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు నేడు వేలం పాటనిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలో 3వ అంగడి,టెంకాయ చిప్పలు ప్రోగు చేసుకొనే హక్కు లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నామన్నారు. వేలంపాటలో పాల్గొన్నదలచిన వారు నిర్దేశించిన డిపాజిట్ సొమ్మును చెల్లించి 10 గంటలకు జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## మహిళలే తెలుగుదేశం పార్టీకి అండ

### పొదుపు సంఘాలను స్థాపించి మహిళలకు అండగా నిలిచిన చంద్రబాబు




టీడీపీ సభ్యత్వం నమోదు చేయిస్తున్న వైకుంఠం జ్యోతి

**ఆలూరు, మేజర్న్యూస్ :** ఆలూరు మండలంలోని అగ్రహారం గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం టీడీపీ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ సభ్యత్వ నమోదు చేయాలని అదేశించారని నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు పొదుపు సంఘాల ను ఏర్పాటు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. ప్రతి మహిళకు చంద్రబాబు పెద్దన్నగా నిలిచారని వారి కాళ్లపై వారు నిలబడి పని చేసుకునేలా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణ యాదవ్, నాగరాజు,రహమాన్ లు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలుస్తాం

### – టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలుస్తామని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవ సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. వారికి కూడ సమాజంలో గౌరవంగా చూడాలన్నారు. సాధారణ సహజీవనంలోభాగమూ అన్ని హక్కులు పొందేలా చూడడం మనవంతు కృషి చేయాలన్నారు. వారికి విద్యపరంగా, సామాజిక పరంగా ముందుకు సాగేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. వారిలో ఉన్న ప్రతిభాను వెలికి తీసి సమాజానికి తోడ్పడేవిధంగా చూడాలన్నారు. అనంతరం వారికి ఏర్పాటు చేసిన భోజనాన్ని వడ్డించారు. అనంతరం టీడీపీ ఇంచార్జీకి దివ్యాంగులు శాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మొహినుద్దీన్, ఎస్.ఐ పరమేష్ నాయక్, సిఆర్పి బంగారప్ప, సీపీఎం నాయకులు జయరాజు, ఎంఎస్ఎస్ నాయకులు అమరేష్, టీడీపీ నాయకులు ఆశోక్ రెడ్డి, వరదరాజులు, రాఘువేంద్ర, ఎంపిటీసీ వెంకటేశులు, బీసీ తిమ్మప్ప, శివ, నరసింహా, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి

## పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచండి

### జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి

**బండిఆత్మకూరురూరల్, మేజర్న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నిర్వహించే ప్రార్థన సమయానికే డీఈవో తనిఖీకి రావడం అక్కడ అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రార్థన సమయంలో పాల్గొని విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం డిఈఓ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ప్రమాణాలు పెంచడం ద్వారా ఉత్తీర్ణత శాతం పెరిగేలా ప్రత్యేక తరగతులను పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించాలని సూచించారు. అపార్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు గుర్తింపు కార్డులను త్వరగా నమోదు చేయాలని ఎమ్ఈఓ లకుసూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో నేరుగా సంభాషించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్ ఎంఈఓ లు యశోద , మోహన్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి ప్రార్థన సమయంలో డిఈఓ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ జనార్ధన్ రెడ్డి

## టీబీ, కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించి పి.హెచ్.సి.కి పంపాలి

**ఓర్వకల్లు, మేజర్న్యూస్ :** టీబీ కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య పరీక్షల కొరకు పి.హెచ్.సికి పంపించాలని డిఎన్ఎమ్ఓ,డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆశ డే సమావేశమును డిఎన్ఎమ్ఓ డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆశా లతో మాట్లాడుతూ టీబీ, కుష్టువ్యాధి (లెప్రసీ) లక్షణాల గురించి వివరించి ప్రతి సచివాలయ పరిధిలో వ్యాధి లక్షణాలు గల వారిని వైద్య పరీక్షల నిమిత్తము పిహెచ్సికి పంపాలని అదేవిధంగా పాఠశాలలు, విద్యార్థుల వసతి గృహాలను సందర్శించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలన్నారు. వ్యాధిగ్రస్తులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ విజయ్ ప్రకాష్, డాక్టర్ కృష్ణా భాయి, ఎంపీహెచ్ఈఓ విలియం రాబర్ట్,ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.

### పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

మండల పరిధిలోని కన్నమడకల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికపాఠశాల,జిల్లా పరిషత్ హై స్కూల్ ను మండల విద్యాధికారి ఓంకార్ యాదవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు, పాఠ్యాంశ బోధన ప్రణాళిక, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంతో పాటు ఆపార్ జెనరేషన్ స్థితిగతులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అఘోరిపై చర్యలు తీసుకోండి

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** సోషయల్ మీడియాలో మత సామరస్యాలకు విఘాతం కలిగిస్తూ మాట్లాడుతున్న అఘోరిపై సైబర్ పోలీసులు సుమోటోగా నమోదు చేసి చర్యలు తీసుకోవాలని నంద్యాల ముస్లిం నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నాయకులు మాట్లాడుతూ అఘోరి అవతారం ఎత్తిన వ్యక్తి నోటి దురుసుతో ముస్లింలను దేశం నుంచి వెళ్ళగొట్టాలంటూ వారి మనోభావాలను కించపరుస్తూ మత సామరస్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సమ్మద్, మహబూబ్బాష, అక్బర్బాష, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్లలో ఎండియు వాహనాలు

- వేతనాలు మాత్రం ఒకటో తేదీకి జేబులోకి
- రాష్ట్రంలో టీడీపీ ప్రభ్యత్వంలోను ఆగని అవినీతి
- రేషన్షాప్ల దగ్గరకే వెళ్తున్న లబ్ధిదారులు

**హాలహర్వి , మేజర్న్యూస్ :** జిల్లాలో టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలకు పైగా అయినా పాలనలో మాత్రం వైసిపి ప్రభుత్వాన్ని తలపిస్తుంది. హాలహర్వి మండలంలో 7 ఎండియు వాహనాలు ఉన్నాయి.అందులో కేవలం మూడు గూళ్యంలో ఒకటి, హాలహర్వి, హార్దగేరి గ్రామాలలో మాత్రమే వాహనాలు నడుప ుతున్నారు. అదికూడా ఒకటి రెండు రోజులు మాత్రమే. అయితే మిగిలిన నాలుగు వాహనాలు ఈ ఐదు నెలల్లో ఒక్క రోజు నడప కుండానే నెలకు 26,500 రూపాయలు వృధాగా జేబులోకి తోస్తున్నారు.ఒక్కరోజు పని చేయకుండా ప్రభుత్వ సొమ్ము ఒక్కో ఎండియు డ్రైవర్,ఆపరేటర్ కు కలిపి 26500 ప్రకారం నెలకు 1 లక్ష 85,500 తీసుకుంటున్నారు. అంటే ఇప్పటికే ప్రభుత్వానికి 11 లక్షల 13 వేలు గంగ పాలు అయ్యింది.ఎండియు ఆపరేటర్ లపై రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇంటి దగ్గర ఉండి లక్షల సొమ్ము మెక్కుతున్నారు.గత వైసిపి హయాంలో కూడా వందలో 30 శాతం మాత్రమే ఎండియు ఆపరేటర్లు పనిచేశారు కానీ వందకు వంద శాతం పనిచేయలేదు.ఇది ఇలా ఉండగా స్థానిక నాయకులకు, అధికారులు కు ఎండియు ఆపరేటర్లు మామూళ్లు ఇస్తున్నారని అందుకే ఐదు నెలలుగా పనిచేయ కున్నా వేతనాలు ఇస్తున్నా రని వెంటబడి పని చేయించాల్సిన రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారు. ఈ విషయమై స్థానిక తాలూక నాయకుడు రంగంలోకి దిగి ఎండియు ఆపరేటర్ల కు వత్తాసు పలికినట్లు సమాచారం.ఎండియు అపరేటర్లపై చర్యలు తీసుకోకుండా రెవెన్యూ అధికారులపై ఆగ్రహం చెందినట్లు తెలిసింది.ఇందులో ఉప్పు అందించిన వ్యక్తికి కూడా లక్ష రూపాయలు నెలకు ఇవ్వడానికి ఎండియు ఆపరేటర్లు ఇవ్వడానికి అంగీకారం చెందినట్లు తెలిసింది.ఏది ఏమైనా ప్రభుత్వం కొంతమంది ఉద్యోగులకు జీతాలు పెంచాలని నోరు,నెత్తి మొత్తుకున్నా ఒక్క రూపాయి కూడా ఇవ్వదు కానీ పనిచేయని వారికి మాత్రం లక్షల్లో వేతనాలు అందిస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికయినా జిల్లా అధికారులు, మంత్రి నాదెండ్ల మనోహర్ ఎండియు అపరేటర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఎండియు వాహనాన్ని మూలన పెట్టిన దృశ్యం

# విభిన్న ప్రతిభావంతులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలి


కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, అధికారులు, సిబ్బంది

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** విభిన్న ప్రతిభావంతులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వారి తల్లిదండ్రులతోపాటు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంఈఓ రమేష్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని ఎంపిపిఎస్(ఎం) స్కూల్ నందు ఉండే భవిత కేంద్రంలో 65వ అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ రమేష్, ప్రముఖ పారిశ్రామికవేత్త సాయిప్రసాద్, వెలుగు హ్యూమన్ డెవలప్‌మెంట్ అధికారిణీ కోటేశ్వరమ్మ, బాలికల పాఠశాల హెచ్ఎం చంద్రవతి, ఎంపిపిఎస్(ఎం) స్కూల్ హెచ్ఎం మారీఫ్లోరెన్స్, ఎంపిపిఎస్(హెచ్‌డబ్ల్యు) మహేశ్వరరెడ్డి, ఎమ్మార్పిఎస్ నాయకులు సూర్యచంద్రలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పిల్లలను తల్లిదండ్రులు ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని, వారిని చక్కగా చూసుకోవాలని, ట్రాన్స్‌పోర్ట్, ఎస్కార్ట్, స్టైఫండ్, హోమ్‌బేస్ అలవెన్స్ ఒక్కొక్క పిల్లవానికి సంవత్సరానికి రూ.3వేలు ఎస్ఎస్ఏ తరపున ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున సకాలంలో పిల్లల్నీ పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం వెల్దుర్తి ఎంపిపిఎస్(హెచ్‌డబ్ల్యు) మహేశ్వరరెడ్డిని ఐఈఆర్‌టిఎస్ సన్మానించారు.

# పట్టణంలో కార్డన్ సెర్చ్.. 8 వాహనాలు స్వాధీనం

**రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానాస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు**


స్వాధీనం చేసుకున్న వాహనాలను చూపుతున్న పోలీసులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పోలీసులు 6 బృందాలుగా ఏర్పడి మంగళవారం తెల్ల వారుజామున ఎమ్మిగనూరు పట్టణంలోని శక్తినగర్, ఎన్టీఆర్ బిల్డింగ్స్, శాంతినగర్, శివన్ననగర్, వెంకటపు రం, లక్ష్మీపేట లలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ దాడులలో సరైన రికార్డులు లేని, నంబర్ ప్లేట్‌లేని8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని తెలిపారు.ఈ కార్డన్ సెర్చ్‌లో ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు సబ్ డివిజన్ సిఐలు శ్రీనివాసులు, రామంజులు, మంజునాథ్, ఎస్సైలు, 50 మంది పోలీసు ఇబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు


విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన దొర్నిపాడు భవిత కేంద్రం నందు ఐ.ఆర్టీ రాజేశ్వరీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె. మనోహర్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు 1,2 రామచంద్రయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష మరియు పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి కొరకు భవిత కేంద్రాల నిర్వహణ ఫిజియోథెరపి క్యాంపుల నిర్వహణ తీవ్ర అతి తీవ్ర వైకల్యం గల విద్యార్థుల కొరకు ఇంటి వద్ద విద్యా కార్యక్రమం అలాగే రవాణా భత్యము, ఎస్కార్ట్ భత్యము రూ. 3వేలు హోం బేస్డ్ ఎడ్యుకేషన్ అలవెన్స్ అలాగే దివ్యాంగ బాలికల కొరకు అదనంగా స్టైఫండ్ అలవెన్స్ రూ. 2వేలు ఏడాదికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలు రాయితీలు దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధి కొరకు ఉన్నత పాఠశాల స్థాయిలో ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం చేయడం జరిగిందన్నారు. కనుక దివ్యాంగ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. అలాగే భవితా కేంద్రం నందు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కె. మనోహర్ రెడ్డి, ,రామచంద్రయ్య, ఐ.ఈ.ఆర్టీ రాజేశ్వరీ, శరణ్య, దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15లోగా పంటబీమా చేయించుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రైతులు తమ పంటలకు డిసెంబర్ 15వ తేదిలోగా పంటబీమా చేయించుకోవాలని, అలాగే రబీలో పంటలు సాగుచేసిన రైతులు రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కురుకుంద, కొట్టాలచెరువు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు వరిపంట సాగులో యాజమాన్య పద్ధతులపై క్షేత్రస్థాయిలో వివరించడం జరిగిందన్నారు. అలాగే పంటలకు సంబంధించిన పంటబీమా చేయించుకోవాలన్నారు. డిసెంబర్ 15వ తేది లోగా ప్రతి రైతు పంటబీమా చేయించుకోవాలన్నారు. వ్యవసాయాధికారులు సూచనలు సలహాల మేరకు పంటలను సాగుచేస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల హక్కుల కోసం పోరాడుదాం

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్నటువంటి వికలాంగులు ఐకమత్యంగా ఉంటూ వికలాంగుల హక్కుల కోసం పోరాడుదామని వికలాంగుల అధ్యక్షులు ధోని బజారి పిలుపునిచ్చారు.మంగళవారం క్రాంతి మండల సమైక్య ఆధ్వర్యంలో జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి వివిధ విభిన్న ప్రతిభావంతులు దాదాపుగా 150 మందితో ఘనంగా నిర్వహించారు.ముందుగా వారి హక్కుల కొరకు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేపట్టి స్థానిక యంపిడిఓ కార్యాలయం ఆవరణం నందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా శాఖల అధికారులు నాయకులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో వికలాంగులు అనివన రంగాలలో రాణిస్తున్నారని అదే విధంగా వారిక ప్రతి ఒక్కరూ సహరిస్తే ఇంకా అనేక రంగాలలో రాణిస్తారని సూచించారు.అలాగే వికలాంగులను అడ్డ పేర్లతో పిలవకుండా వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖ ప్రసవాలు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న గర్భవతులందరూ కూడా ప్రభుత్వ పిహెచ్‌సిలో ప్రసవం అయ్యేటట్లు ఎఎన్ఎం, ఆశ, కార్యకర్తలు వారికి అవగాహన కల్పించాలని స్థానిక వైద్యాధికారిణి పి. అంజలి సూచించారు. ఆశ డే సందర్భంగా వైద్యాధికారిణి పి.అంజలి అధ్యక్షతన పిహెచ్‌సిలోని సమావేశ భవనంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆళ్లగడ్డ ఐసిడిఎస్ సిడిపిఓ తేజేశ్వరి మాట్లాడుతూ ప్రతి గర్భవతి సమీపంలోని పిహెచ్‌సిల్లో ప్రసవం అయ్యేటట్లు చూడాలని అలాగే ప్రభుత్వం ద్వారా ఉచిత కిల్కార్ నెంబర్ ద్వారా సమాచారం గర్భవతులకు, బాలింతలకు చేరవేయాలని తెలిపారు. అందుకు సంబంధించిన పోస్టర్లు, స్టిక్కర్లు ఆశా కార్యకర్తలకు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇంటింటికి వెళ్ళి వైద్యారోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఎన్సిడిసి సర్వేలో అందరూ పాల్గొనేటట్లు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు మానసికంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే మహిళలు సమగ్ర అభివృద్ధి సాధించగలుగుతారని జాతీయ ఆరోగ్య మిషన్ కౌన్సిలర్ మాదవి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీహెచ్ఇఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ శివరామలింగారెడ్డి, సిహెచ్ ఓ రవణమ్మ, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** దివ్యాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి,సమానఅవకాశాలు, హక్కులు కల్పించి సమాజంలో వారు గౌరవప్రదంగా జీవించి సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి డిసెంబరు నెల 3వ తేదీని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంగా 1992లో ప్రకటించిందని ఎంఈఓలు అనురాధ, నామతుల్లాలు అన్నారు. వారు స్థానిక భవిత కేంద్రంలో (ప్రత్యేక అవసరాలు గల పిల్లలు) ఐఈఆర్పి ఉపాధ్యాయులు ఎన్.జగదీష్, మారెన్నల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, వారిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మహబూబ్ హుసేన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం..బి.సి ఇందిరమ్మ


ర్యాలీలో పాల్గొన్న బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ పిలుపునిచ్చారు. మంగళవారంనాడు బనగానపల్లె పట్టణంలో పొదుపు భవనం నందు వెలుగు ప్రాజెక్టు మేనేజర్ అడ్డాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్లాస్టిక్ నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని ముఖ్యంగా ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని సంక్రాంతి నాటికి ప్లాస్టిక్ రహిత బనగానపల్లె చేయడమే లక్ష్యమన్నారు. దీనికి అందరూ సహకరించి ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా క్లాత్, జ్యూట్ తదితర బ్యాగులను వాడాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని పరిరక్షించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎంపీడీవో మన డ్వాక్రా సంఘం మహిళలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌకడీపోలద్వారా నిరుపేద బడుగు బలహీన వర్గాలకు పంపిణీ చేస్తున్న బియ్యాన్ని కార్డు దారులకు సక్రమంగా పంపిణీ చేయాలని పెద్దకడుబూరు మండల ఎఐవైఎఫ్ అధ్యక్షుడు మహమ్మద్ ఉశేన్ మంగళవారం విలేకరులకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి రేషన్ షాపుల్లోడీలర్ డబ్బా లతో తూకం వేయడం వలన కార్డుదారులకు అందాల్సినకంటే అతి తక్కువ వస్తూన్నాయని అంతేకాకుండా రేషన్ కార్డుదారులు రేషన్ షాపుల వద్దకు వెళ్లి నిత్యావసర సరుకు ల తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వ వాహనాలు ద్వారా నేఇంటివద్దకు రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పార్టీ మద్దతు తో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.



## రైతుల సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తోంది




**పాములపాడు మేజర్ న్యూస్ :** రైతుల సమస్యలుతీర్చుడానికి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది'కార్యక్రమాన్ని చేపడుతుందని డివిజన్ వ్యవసాయ అధికారి ఆంజనేయ అన్నారు. మండల పరిధిలోని భానుముక్కల భానుక చర్ల, గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. లాభసాటి వ్యవసాయంపై వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు రైతులను ఎప్పటికప్పుడు చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు డిసెంబర్ 15 నాటికల్లా పంట బీమా కట్టుకోవాలని సూచించారు. ఈ భీమ ఉల్లిగడ్డలు జొన్న మినుము వరి పంటలకు వర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది శంషాద్ బేగం ఇంతియాజ్ భాష, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ప్రోత్సాహాన్ని పెంచేందుకే ప్రోగ్రెస్ కార్డ్స్


ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎంఈఓ లు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులకు తెలియ పరచేందుకు ప్రభుత్వం హెూలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు కార్డులను ఈ విద్యా సంవత్సరం నుండి మంజూరు చేసిందని స్థానిక ఎంఈఓలు అనురాధ,న్యామతుల్లాలు తెలిపారు. వారు మంగళవారం స్థానిక ఎంఆర్సి భవనంలో పెద్దబోధనం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాత్యాయినికి ప్రోగ్రెస్ రిపోర్టు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 46 ప్రాథమి క, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సుమారు 5200 హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు కార్డులను ప్రభుత్వం మంజూరు చేశారని వాటిని ఇప్పటికే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్డులలో సంబం ధిత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రతిభ సమాచారాన్ని పూరించి, వారి తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించి, వారికి ప్రోగ్రెస్ రిపోర్టు కార్డును అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి ఆశాజ్యోతి, ఎంఆర్పిలు నారాయణ స్వామి. ఆమీరాఖాన్ సిబ్బంది వలి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందేవిధంగా చూస్తాం- ఎమ్మెల్యే బీవీ


ఓ మహిళ సమస్యలను వింటున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రకటించే ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందే విధంగా చూస్తామని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేమ గోడు గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని పలు వీదుల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూడలిలో ఆయన ప్రసంగించారు. గ్రామంలో తాగునీటి సమస్య రాకుండు ఉండేందకు గాను గ్రామానికి జలజీవన్మిషన్ కింద రూ.27 లక్షలతో ఓహెచ్ఎర్ ట్యాంక్, పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఇంటికి ఉచితంగా కొళాయిని అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తరేషన్కార్డులు, పింఛన్లు, హౌసింగ్ ఇళ్లకు ఆన్లైన్ చేసుకోవడం జరుగుతుంది. కావున అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సత్యంస్వామి. తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో స్వర్ణమంజరి, సీఐ గం గాధర్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ శ్రీ నివాసరెడ్డి, పీఆర్ఎఈ శివశంకర్, ఏవో హేమలత, విద్యుత్ ఏఈ సుధాకర్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రబీ పంటలను నమోదు చేసుకోవాలి



రైతులకు సలహాలు అందిస్తున్న వ్యవసాయాధికారి నిరంజన్

**కోవెలకుంట్ల, మేజర్న్యూస్ :** ప్రతి రైతు రబీలో సాగు చేసిన పంటలను తప్పని సరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి నిరంజన్ కోరారు. మండలంలోని చౌదరదిన్నె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్ పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. వ్యవసాయ సంక్షేమ పథకాలన్ని అందాలంటే తప్పని సరిగా పంట నమోదు చేసుకోవాలని అన్నారు. శనగ, జొన్న, మినుము పంట వేసిన రైతులు తక్కువ ప్రీమియంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకుఅవకాశం కల్పించారని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## 9న జిల్లా స్థాయి జూనియర్ జంప్రోప్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్:** ఈ నెల 9వతేదీ సోమవారం నగరంలోని డీఎస్ఏ స్టేడియలలో కర్నూలు జిల్లా 5వ జిల్లా స్థాయి జూనియర్ జంప్రోప్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జంప్రోప్ కార్యదర్శి జోసెఫ్ తెలిపారు. 01.01.2008 తర్వాత పుట్టిన వారు అర్హులన్నారు. ఈ ఎంపిక పోటీల్లో ఎన్నికైన క్రీడాకారులు డిసెంబర్ 14, 15వతేదీల్లో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8790708391 నెంబరును సంప్రదించాలన్నారు.

## ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మిడుతూరులో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపీపీ మెయిన్ పాఠశాలలోని భవిత కేంద్రం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి మండల విద్యాధికారిబి2 శ్రీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గలిగిన చిన్నారులకు అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగ చిన్నారులను తప్పకుండా పాఠశాలలో చేర్పించాలని వారి అభ్యున్నతికి అందరం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగ చిన్నారుల సంక్షేమం కోసం దివ్యాంగుల నూతన చట్టం ప్రకారం ఉద్యోగాల భర్తీలో నాలుగు శాతం రిజర్వేషన్, విద్యా అవకాశాలలో ఐదు శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం అయినదని తెలియజేశారు. దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు వారి అభ్యున్నతికి కృషి చేస్తూ వారికి మంచి భవిష్యత్తును అందజేసేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రతి మంగళవారం మండలంలో నిర్వహించే ఫిజియోథెరపీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యంగా చిన్నారులకు ఏర్పాటుచేసిన పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అంద చేశారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల సహిత విద్య ఉపాధ్యాయులు షహనాజ్, మియా భాషా, ఐడిఎస్ఎస్ ఉపాధ్యాయులు రమణ, ఫిజియోథెరపీ వైద్యులు శ్రీధర్, భవిత సిబ్బంది రమాదేవి, దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రతి విద్యుత్ వినియోగదారుడు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ ట్రాన్స్కో ఏడిఈ రవికాంత్ చౌదరి అన్నారు. మంగ ళవారం ఆయన తన కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ సొంత ఇల్లు కలిగిన ప్రతి విద్యుత్ వినియోగదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటి పైకప్పులపై సౌర పలకాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ను ఆదా చేసుకోవాలన్నారు. సౌర విద్యుత్ వాడడం వల్ల 300 యూనిట్ల వరకు విద్యుత్ ఛార్జీలు మిన హాయింపు ఉంటుంది అన్నారు. ఈ పథకం 2023 -24 వ ఆర్థిక సంవత్సరం నుండి 26-27 వరకు అందుబాటులో ఉంటుందన్నా రు.ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే పీఎం సూర్య ఘర్ యోజన స్కీం అఫీషియల్ వెబ్సైట్లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఇల్లు దరఖాస్తుదారు ని పేరు మీద ఉండాలని, విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు దారుని పేరు మీదనే ఉండాలన్నారు. ఈ స్కీములో భాగంగా ద్వారా ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ సిస్టం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో మొదటి 300 యూనిట్లు లబ్ధిదారులు ఉచితంగా వాడుకోవచ్చని మిగిలిన 600 యూనిట్లను నెట్ మీటరింగ్ ద్వారా అమ్ముకోవ చ్చు అన్నారు. మూడు కిలోవాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడానికి 1.45 లక్షలు ఖర్చు అవుతుందని 78వేల రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒక కిలో వాట్ నుండి 10 కిలో వాట్ల వరకు సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రభు త్వం మాత్రం మూడు కిలోవాట్లకు మించి చేసుకున్న సోలార్ వ్యవ స్థ ఏర్పాటు చేసుకున్న గరిష్టంగా 78,000 మాత్రమే సబ్సిడీ విని యోగదారునికి చెల్లించడం జరుగుతుందన్నారు. సిరివెళ్ల మండలం గోవింద పల్లె గ్రామాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం సూర్య ఘర్ యోజన పథకం కింద ఎంపిక చేసిందని ఆయన అన్నారు. సొంత గృహం కలిగిన ప్రతి విద్యుత్ వినియోగదారుడు ఈ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తు ఫీజు ఉచిత మని పూర్తి వివరాల కోసం దగ్గరలో ఉన్న విద్యుత్ కార్యాలయ అధికారులను సంప్రదించాలన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** మంగళవారంనాడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంపిపి, ఎస్.యు.జి స్కూల్ నందు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఎన్. శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలీ నవాబ్ ఖాన్ ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్. శ్రీనివాసరావు, ఇందిర, గురునాథంలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రత్యేకంగా ఉన్నటువంటి భవితా సెంటర్ను నార్మల్ పాఠశాలలో వీలినం చేయడం జరిగిందని అందు వలన ప్రత్యేక అవసరాల గల పిల్లలకు నార్మల్ పిల్లలు సహాయ సహకారాలు అందిస్తూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలీ నవాబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పాఠశాలలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




**వెలుగోడు, మేజర్న్యూస్ :** మండల కేంద్రం ఎంపీపీ స్కూల్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఎంపీపీ స్పెషన్ స్కూల్ వనరుల కేంద్రంలో ఎంఈవోలు బ్రహ్మంనాయక్, నాగబ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పురవీధుల గుండా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో వైకల్యం రావడానికి గల కారణాలను వివరిస్తూ వారిచే ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పట్టణంలోని రోఖియాబీ దర్గా వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనార్టీ నాయకులు అమీర్ అంజా, డాక్టర్ జాకీర్హుసేన్, రియాకాతాలిఖాన్, టైలర్ సయ్యద్, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఖలీలుల్లాఖాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి ఆర్థిక సహాయంతో వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని పార్టీ నాయకులు నిర్వహించారు. స్టార్ యూత్ అసోసియేషన్ చిన్న హసన్ వికలాంగులకు 30 దుప్పట్లను అందజేశారు. మైనాఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ సుబ్రహ్మణ్యం, ఐఈడీఈఎస్ఎస్ ఉపాధ్యాయురాలు అన్నపూర్ణమ్మ, స్కూల్ హెచ్ఎం నాగలింగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు నాగన్న, భాస్కర్, నాగమణి, శ్రీలక్ష్మి,ఎంపీడీవో మధుసూదన్రెడ్డి, స్టార్ యూత్ ఖాదర్వలి, పాల్గొన్నారు.

## బస్సులు రిక్వెస్ట్ బస్సు స్టాప్‌లో ఆపండి

**వెల్దుర్తి,మేజర్ న్యూస్ :** వెల్దుర్తి పోలీస్ స్టేషన్ దగ్గర ఎన్నో సంవత్సరాలుగా ఆర్.టీ.సి బస్సులు రిక్వెస్ట్ బస్టాప్ క్రింద బస్సులు అపేవారు. ఇప్పుడు ఆపకపోవడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెల్దుర్తి అన్ని వీధుల్లోకి అక్కడ బస్సు దిగితేప్రయాణికులకు సులువుగా వుంటుందని,ముఖ్యంగా మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, విద్యార్థులకు వెల్దుర్తి పోలీస్ స్టేషన్ దగ్గర బస్సు దిగితే ఎంతో సౌకర్యంగా వుంటుందని కనుక ఆర్.టి.సి వారు మంచిమనసుతో స్పందించి ఈ రిక్వెస్ట్ బస్సు స్టాప్ లో పూర్వం లాగానే బస్సులు ఆపి వెల్దుర్తి ప్రయాణికులకు మేలు చేయాలని ప్రజలు మరియు అన్ని ప్రజా సంఘాలు కోరుతున్నారు.

సూర్య





రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

వైసీపీ ప్రభుత్వ జీఓ 47 ఉపసంహరణ...

# త్వరలో కొత్త బోర్డు : ఫరూక్

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ వక్ఫ్‌బోర్డు విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుందని గత వైసీపీ ప్రభుత్వం నియమించిన వక్ఫ్‌బోర్డును రద్దు చేసిందని ఈమేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన జీఓను రద్దు చేస్తూ మైనారిటీ సంక్షేమ శాఖ జీఓ 75 జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 21న అప్పటి ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. వివిధ రకాల న్యాయపరమైన సమస్యలు తలెత్తిన కారణంగా వక్ఫ్‌బోర్డులో తలెత్తిన కారణంగా వక్ఫ్‌బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడిందని ఈసమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన వివాదస్పదమైన జీఓను రద్దు చేస్తూ నూతనంగా జీఓ-75ను జారీ చేసిందని మంత్రి తెలిపారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, పరిరక్షణ, మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కట్టుబడి ఉందని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గృహ నిర్మాణాలను త్వరితగతిగా పూర్తి చేయించాలి

★ నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై మండిపడిన ఎంపిడిఓ, హౌసింగ్ బోర్డు డిఈ



సమావేశంలో మాట్లడుతున్న ఎంపిడిఒ,హౌసింగ్ బోర్డు డిఈ,ఏఈలు

సూర్య ఎఫెక్ట్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని గత ప్రభుత్వ హయామంలో లే అవుట్‌లో మొదలు పెట్టిన గృహ నిర్మాణాలను త్వరగతిగా పూర్తి చేయించాలని సచివాలయ ఇంజినీయరింగ్ అసిస్టేంట్లకు ఎంపిడిఒ విజయలలిత,హౌసింగ్ బోర్డు డిఈ ఆదినారాయణ,ఏఈ వర్మ తెలియజేశారు. హొళగుందలో గృహ నిర్మాణాలకు పురోగతి ఏది.. అన్న వార్త ఇటీవల సూర్య దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఆ వార్తకు స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యలయంలో సచివాలయ ఇంజినీయరింగ్ అసిస్టేంట్లకు అత్యవసర సమావేశం నిర్వహించారు. లే అవుట్‌లో వివిధ దశలో ఆగిన గృహ నిర్మాణాలను లబ్దిదారులతో,ఒప్పందం కుదుర్చుకున్న తరడ పార్టీ కాంట్రాక్టర్ల ద్వార వెంటనే మొదలు పెట్టించి నిర్మాణాలను త్వరగతిగా నిర్మించి పూర్తి చేయాలని చెప్పారు. వారు చెప్పారూ.. వీరు చెప్పారూ.. అని కాలయాపనం చెయకుండా కుంటి సాకులను చెప్పకుండా ఎలాంటి రాజీ పడకుండా ప్రలోభాలకు లోంగకుండా నేరుగా లబ్దిదారుల వద్దకు వెళ్లి గృహలను నిర్మించేందుకు తమవంతుగా బాధ్యతను వహించి గృహ నిర్మాణాలపై శ్రద్ద వహించాలని చెప్పారు. గృహ నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయాలకే పరిమితం కాకుండా లబ్దిదారుల వద్దకు వెళ్లి నిర్మాణాలను చేపట్టాలన్నారు. తర్డ్ పార్టీ కాంట్రాక్టర్లతో ఒప్పందం కుర్చుకున్న లబ్దిదారులు హొళగుందలో 150 మంది ఉన్నారని బేస్ మెంట్ రూఫ్ వేకు సంబంధించిన డబ్బులు ఎన్ఆర్‌జిఎస్ కింద లబ్దిదారుల ఖాతాలో డబ్బులు పడుతాయని ఆ డబ్బులను సదురు కాంట్రాక్టర్లకు ఇస్తే గృహ నిర్మాణాలను పూర్తి చేస్తారని చెప్పారు. ఆ విషయం లబ్దిదారులకు అర్థం అయేలా చెప్పాలని వారు తెలిపారు. ఖాతాలో డబ్బులు పడితే లబ్దిదారులు ఇవ్వడం లేదని కొంత మంది సచివాలయాల ఇంజినీయర్లు అధికారులకు చెబితే అయితే వారి గృహలను నిర్మించడానికి వీలు ఉండని చెప్పాలన్నారు. అంతే కాకుండా వారి ఇంటి స్థలాన్ని,నిర్మాణ దశలో ఉన్న ఇంటిని రద్దు చేసి వేరే వాళ్ళకు ఇస్తమని చెప్పాలన్నారు. వివిధ దశలో ఉన్న గృహలను వెంటనే పూర్తి చేయాలని వారు చెప్పారు. ఈ సమావేశంలో వర్క్ఇన్స్‌ఫెక్టర్ గంగమ్మ, సచివాలయాల ఇంజినీయర్లు,తర్డ్ పార్టీ కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

# నేడు టీజీవీ కళాక్షేత్రంలో ఘంటసాల సంగీత విభావరి

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో బుధవారం సాయంత్రం 6.00గంటలకు ఘంటసాల 102వ జయంతిని సందర్భంగా సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తుస్తున్నట్లు కళాక్షేత్రం అధ్యక్షుతు పత్తి ఓబులయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పాకాల ఆర్ట్స్ ఆధ్వర్యంలో శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.కొండయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీనివాసులు, పద్మావతి, శ్రీదేవి, యశోధ గాయని, గాయకులుగా పాల్గొంటారని తెలిపారు.

# దేశ పురోగాభివృద్ధి...

- పచ్చని పొలాలతో పల్లెలు బాగుండాలి
- రైతన్నలు సంతోషంగా ఉంటే దేశం బాగుంటుంది
- రైతు బిడ్డగా రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తా
- పల్లెలో పశుజాతి కనుమరుగవడం బాధాకరం
- డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



చెరువుల పైప్‌లైన్ పనుల గురించి ఎమ్మెల్యే కోట్లకు వివరిస్తున్న అధికారులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** దేశ పురోగాభివృద్ధి సాధించాలంటే పచ్చని పొలాలతో పల్లెలు బాగున్నప్పుడే అది సాధ్యమౌతుందని రైతన్నలు బాగుంటేనే దేశం కూడా బాగుంటుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలోని గొర్రెలపెంపకందారుల శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కోట్ల పరిశీలించారు. ఎమ్మెల్యే కోట్లకు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన రైతులతో శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఓ రైతు బిడ్డగా రైతుల శ్రేయస్సు కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం సబ్సిడి కింద పశువులను తీసుకున్న పశువుల యజమానులు వాటిని అమ్ముకోవడం సరైనదికాదని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో పశుజాతి కనుమరుగైపోతున్నందుకు ఎంతో బాధాకరంగా ఉందన్నారు. పూర్వపు కాలంనాటి రోజులు మరల రావాలని, ఎద్దులు, ఆవులు, బర్రెలను పోషించి పశుసంపదను పెంచాలని రైతులకు సూచించారు. అనంతరం గ్రామంలోని జడ్పిహెచ్ స్కూల్‌ను పరిశీలించారు. అలాగే నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి మండలాలలోని కొచ్చెర్వు, కొత్తబురుజు, గుండాల, ఊటకొండ, చిన్నపూదిళ్ళ, పెద్దపూదిళ్ళ, వెంకటనాయనచెరువు, ప్యాపిలి, గుడిపాడు గ్రామాలలోని చెరువులను ఇరిగేషన్ శాఖ అధికారులు ఏఈఈ వెంకటేష్‌నాయక్, ఏఈలు విజయకుమార్‌రెడ్డి పరిశీలించి, పైప్‌లైన్ పనులను అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రంలో జరిగిన సమావేశంలో డిప్యూటి డైరెక్టర్ వెంకటరెడ్డి రైతుల కోసం త్రీఫేస్ విద్యుత్, ప్రహరిగోడ, ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోట్లను కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రం డిప్యూటి డైరెక్టర్ వెంకటరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్‌లు రామసుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లు ప్రశాంతి, జానకి, శ్రీనివాసులు, సిబ్బంది ఆనంద్, లక్ష్మినాథ్, భాను, తహశిల్దార్ భారతి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి బాలకృష్ణ, టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, చిన్నపూదిళ్ళ తూర్పు లింగారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు, లక్ష్మినారాయణయాదవ్, హుస్సేనాపురం చంద్రశేఖర్, శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, చెన్నారెడ్డి, గుడిపాడు వెంకటరెడ్డి, మెట్టుపల్లి సుదర్శన్, అలేబాద్ పరమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



విరాళాన్ని గ్రామ పెద్దలకు అందజేస్తున్న దృశ్యం

# ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె మండల పరిధిలోని చెర్లోకొత్తూరు గ్రామం నందు రామాలయం, శివాలయం నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి 2లక్షల రూపాయలు విరాళం అందజేయడంపట్ల తిమ్మరాజు యాదవ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. గ్రామంలో జరుగుతున్న ఆలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు గ్రామ టీడీపీ నాయకులకు అందించగా వారు గ్రామ పెద్దలతో మంగళవారంనాడు అందజే శారు. ఇందుకుగాను చెర్లోకొత్తూరు గ్రామ ప్రజలు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికి కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు యాదవ్, మదన్ మోహన్ రెడ్డి, బాబయ్య, గ్రామ పెద్దలు, తిరుపాల్ రెడ్డి, ఒంటెద్దు చిన్నరామ సుబ్బారెడ్డి, పాపిరెడ్డి, పెద్ద తిమ్మయ్య, దూదేకుల గడ్డం హుసేన్, శివరామిరెడ్డి, పెద్ద ఉశన్న, చిన్న పుల్లారెడ్డి, రామచంద్రుడు, పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

– కలెక్టర్ రాజకుమారి




ప్రిన్సిపాళ్ళ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యనభ్యసించే విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విద్యార్థుల పాస్ పర్సంటేజిపై జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ దాదాపు 140జూనియర్ కళబూశాలల్లో చదివే 5,861మంది విద్యార్థులు ఈ ఏడాది త్రైమాసిక పరీక్షల్లో కేవలం 2,252మంది విద్యార్థులకే ఉత్తీర్ణతా శాతం రావడం బాధాకరమన్నారు. విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పిల్లలకు కనీసం పాస్ మార్కులు కూడా తెప్పించలేని స్థితిలో అధ్యాపకులు ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించారు. 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని స్లో రన్నర్స్ విద్యార్థుళపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. పదవ తరగతిలో 80శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఇంటర్‌లో 50శాతం మార్కులకే పరిమితమవుతున్నారని తెలిపారు. విద్యార్థులు తక్కువ శాతంలో పాస్ మార్కులు వస్తే రాష్ట్రంలో జిల్లా ప్రగతి కుంటుపడుతోందన్నారు. కళాశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ప్రిన్సిపాళ్లను కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో డీవీఈఓ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా



డాక్టర్ శంకర్‌శర్మను సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జిల్లాలో క్రీడాభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్ ఏరినాలో ఏర్పాటు చేజపి జిల్లా జట్లకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాస్కెట్‌బాల్‌కు రష్యా, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఎంతో గుర్తింపు ఉందన్నారు. భారతదేశంలో కూడా బాస్కెట్‌బాల్‌కు మంచి జట్టు ఏర్పడితే ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. రాష్ట్రస్థాయిలో కర్నూలు జట్టు విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసురకావాలన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, బాస్కెట్‌బాల్ ప్రతినిధి దాదాబాష, వ్యాయామ ఉపాధ్యాయులు కొండెపోగు చిన్నసుంకన్న, ముస్తహీర్, ప్రతాప్, వలి, వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు మహబూబ్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు రాజశేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.